పత్రికాప్రకటన　　　　　　　　　　　　　　　　　　　　　కాకినాడ, ఆగస్టు 23, 2018.

## పోచారంలో కలక్టర్ పర్యటన.

చింతూరు ఐటిడిఏ పరిధిలోని వి.ఆర్.పురం మండలం పోచారంలో వరద సహాయ కార్యక్రమాలను జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా గురువారంనాడు పరిశీలించారు. ఎటపాక డివిజన్‌లో శివారు గ్రామమైన పోచారంనకు చింతూరు నుండి బోట్‌లో బయలుదేరి అక్కడ నుండి పోచారం గ్రామానికి మోటారు సైకిల్ పై కలక్టర్ ప్రయాణం చేసారు. గ్రామంలో వరద బాధితులను పలుకరించి వారికి అందుతున్న సహాయం పై ఆరా తీశారు. పోచారంలోని గిరిజన కుటుంబాలతో కొంత సమయం గడిపి , అక్కడ బాలునిని ఎత్తుకుని ముద్దాడారు.

ఈ పర్యటనలో కలక్టరు వెంట చింతూరు ఐటిడిఏ పిఓ అభిషిక్త్ కిషోర్ , ట్రైనీ కలక్టర్ ధ్యానచంద్ర తదితరులు పాల్గొన్నారు .

( సమాచార శాఖ చే జారీ )